క్లుప్తంగా

యోగా పోటీల్లో ప్రతిభ



ఏరడపల్లి పాఠశాల విద్యార్థి యోగాసనాలు

శంకరపట్నం: కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన యోగా పోటీల్లో ఏరడపల్లి జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయుడు భూంరెడ్డి తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, యోగాలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్ర పరిశీలన



వంకాయగూడెంలో పరిశీలిస్తున్న ఎంపీవో ప్రభాకర్

శంకరపట్నం: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై శనివారం వంకాయగూడెంలో ఎంపీవో ప్రభాకర్ క్షేత్ర పరిశీలన చేశారు. మండలంలోని 13 గ్రామాల్లో 912 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేశారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈలతో కలిసి పరిశీలిస్తున్నట్లు ఎంపీవో తెలిపారు.

ఓటర్ జాబితాను సక్రమంగా సిద్ధం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీవో రాజేశ్వర్‌రావు

ఇల్లందకుంట: బీఎల్‌వోలు తమ పరిధిలోని ఓటరు జాబితాను సక్రమంగా సిద్ధం చేయాలని ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో రాజేశ్వర్‌రావుతో కలిసి శనివారం బూత్‌ల అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అడవుల శాతం పెంచాలి



మొక్క నాటుతున్న నీరజ

చొప్పదండి: పర్యావరణ సమతుల్యత కోసం అడవుల శాతం పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం వన మహోత్సవం నిర్వహించారు. సత్య మైక్రో క్యాపిటల్ ఫైనాన్స్ సంస్థ జోనల్ మేనేజర్ హెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి, ఆర్ఎం అరుణ్‌కుమార్, బీఎం అఖిల్, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఇప్పనపల్లి సాంబయ్య, మహేషుని మల్లేశం, కొత్తూరి మహేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం సంచి లాక్కున్న కోతులు

శంకరపట్నం: మొలంగూర్ గ్రామంలో శనివారం ఓ వ్యక్తి సైకిల్‌పై బియ్యం తీసుకెళ్తుండగా.. కోతుల గుంపు సైకిల్‌పై దూకి బియ్యం సంచిని లాక్కున్నాయి. దుకాణంలో 10 కిలోల బియ్యం కొనుక్కొని చేయి సంచిలో పోసుకొని సైకిల్ వెనక కట్టుకొని వెళ్తుండగా.. కోతులు సంచి లాక్కొని రోడ్డుపై పోసి తిన్నాయి. మొలంగూర్ గ్రామంలోకి వెళ్లేందుకు ఒకే దారి ఉండడంతో గంటపాటు ఈ దారిపై ద్విచక్ర వాహనాలు, పాదాచారులు వెళ్లేందుకు జంకారు. కోతుల గుంపు వెళ్లిన తర్వాత రాకపోకలు సాగించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జమ్మికుంట: మున్సిపాలిటీ పరిధిలో స్వశక్తి సంఘ సభ్యులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ అయాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి స్వశక్తి సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు. వర్షాలకు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి శుక్ర, మంగళవారాల్లో డ్రైడే పాటించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ మేనేజర్, సీఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు అర్షియా, షాహీన పాల్గొన్నారు.

సన్మానం

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలో ఏఈవోగా విధులు నిర్వహించి బోయినపల్లి మండలానికి బదిలీపై వెళ్లిన ఏఈవో లక్ష్మణ్‌ను పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి శనివారం శాలువాతో సన్మానించారు. రవీందర్, రాజేందర్, డైరెక్టర్లు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో చల్లు.. సమస్యకు చెల్లు..

- టెక్నాలజీ వైపు.. రైతుల చూపు
- సాగులో అన్నదాతలకు తీరనున్న కూలీల కొరత
- వరి, పత్తి పంటలపై డ్రోన్లతో మందుల పిచికారీ
- శ్రమ తగ్గడంతోపాటు గంటల్లో పూర్తవుతున్న పనులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



వెదిరలో డ్రోన్‌తో వరి పంటలో కలుపు మొక్కల నివారణ మందు పిచికారీ

రామడుగు: పంటల సాగులో పలు సమస్యలను అధిగమించడం కోసం రైతులు టెక్నాలజీ వైపు అడుగులు వేస్తున్నారు. ఒకప్పుడు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడానికి హ్యాండ్, బ్యాటరీ, పెట్రోలు స్ప్రేయర్లు వినియోగించేవారు. తర్వాత ట్రాక్టర్స్‌కు ట్యాంకర్ బిగించి పెద్ద పైపులతో వరి, పత్తి పంటలపై పలు రకాల క్రిమిసంహారక మందులు పిచికారీ చేసేవారు. కాలానుగుణంగా వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకు యువ రైతులు సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు డ్రోన్స్‌ను వినియోగిస్తూ పంట పొలాలపై మందులు పిచికారీ చేస్తున్నారు.

ఎకరాకు ఒక ట్యాంక్..

గతంలో రైతులు ఎకరానికి 6 నుంచి పది ట్యాంకుల మందు పిచికారీ చేసేవారు. డ్రోన్ అందుబాటులోకి రావడంతో ఎకరాకు ఒక ట్యాంక్(కేవలం 13 లీటర్లు) మందు పిచికారీ చేస్తున్నారు. దీంతో రైతులు శ్రమ తగ్గుతుందని, కూలీల అవసరం ఉండదని, తక్కువ మోతాదులోనే మందులు సరిపోతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఎన్ని ఎకరాలైన శ్రమపడాల్సిన అవసరం లేదని, డ్రోన్ నిర్వాహకులు ఒక ట్యాంకుకు రూ.500 నుంచి 600 తీసుకుంటున్నారని రైతులు తెలిపారు. మరోవైపు పంట పొలాలల్లో డ్రోన్‌తో రసాయన మందులు పిచికారీ చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని పలువురు రైతులు పేర్కొన్నారు.

రోజుకు 30 నుంచి 50 ఎకరాల్లో..

డ్రోన్‌తో రోజుకు 30 నుంచి 50 ఎకరాల్లో మందులు చల్లుతున్నామని, ఒకప్పుడు డ్రోన్‌తో మందులు పిచికారీ చేయించుకోవడానికి రైతులు ముందుకు రాలేదని ఇప్పుడు చాలామంది రైతులు ఆసక్తి చూపుతున్నారని డ్రోన్ నిర్వాహకుడు గుడి మనోజ్‌రెడ్డి తెలిపారు.

పని సులువైంది



వారం రోజుల క్రితం పత్తి పంటలో నిత్యం వర్షాలు పడుతుండడంతో కలుపు మొక్కలు బాగా పెరగడంతో డ్రోన్‌తో కలుపు నివారణ మందులు పిచికారీ చేయించాను. కలుపు మొక్కలు చచ్చిపోతున్నాయి. కూలీల అవసరం లేకుండా పని చాలా సులువైంది.

– ర్యాకం శ్రీనివాస్, రైతు, గణేశ్‌నగర్

సంతోషంగా ఉంది



గతంలో కూలీలను పెట్టి డబ్బాలతో మందులు చల్లించేవాళ్లం. మందులు కొట్టడానికి కూలీలు దొరక్కపోవడంతో డ్రోన్‌తో పిచికారీ చేయించాం. దీంతో కూలీల సమస్య తీరడంతోపాటు శ్రమ లేకుండా పని పూర్తవుతోంది. చాలా సంతోషంగా ఉంది.

– ఎడవెల్లి మల్లారెడ్డి, రైతు, వెదిర

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



హుజూరాబాద్: విజ్ఞాన్ నెక్స్‌జెన్ పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



చొప్పదండి: ఉట్టి కొడుతున్న చిన్నారి



తిమ్మాపూర్: ఉట్టి కొడుతున్న విద్యార్థులు

జిల్లాలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉట్టి కొట్టేందుకు పిల్లలు పోటీ పడ్డారు. కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు.

– సాక్షి నెట్‌వర్క్





ఇల్లందకుంట: వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, గంగాధర: వేడుకల్లో విద్యార్థులు



రామడుగు: వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



జమ్మికుంట: చిన్నారుల నృత్యం



గన్నేరువరంలో..



శంకరపట్నం: ఉట్టి కొడుతున్న విద్యార్థి

'సొసైటీపై ఆరోపణలు సరికాదు'



మాట్లాడుతున్న సతీశ్‌కుమార్

మానకొండూర్ రూరల్: ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ, లక్ష్మీపూర్‌లో ఓ రైతు పేరు మీద అధిక రుణం తీసుకొని పాలకవర్గం మోసం చేసారంటూ వస్తున్న వార్తలు, ఆరోపణలు అవాస్తవమని సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం లక్ష్మీపూర్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సొసైటీ సభ్యుడు ఎడ్ల మల్లయ్య అనే రైతు 2016లో సంఘం నుంచి రూ.90వేలు రుణం తీసుకున్నాడని, ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకుంటున్నాడన్నారు. 2023 జూలై మాసంలో రెన్యువల్ చేస్తున్న క్రమంలో ఇంటలెక్ట్ ఆపరేటర్ తప్పిదం వల్ల రూ.90వేలకు బదులుగా రూ.1.50లక్షలు రుణంగా నమోదైందని అన్నారు. సాంకేతిక తప్పిదాన్ని 17 ఆగస్టు 2023, 19 ఫిబ్రవరి 2024న సంఘం ఆధ్వర్యంలో సవరణ చేసి పంపామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిన తేదీ డిసెంబర్ 9, 2023 లోపు లేనందున రుణమాఫీ మల్లయ్యకు మంజూరు కాలేదని అన్నారు. ఆయనతోపాటు సంఘం సభ్యుల్లో ఐదుగురు రైతులకు రుణమాఫీ కాలేదని, వారి వివరాలను అధికారులకు పంపించామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో ఏడు మంది రైతులకు వారు తీసుకున్న రుణం కంటే అదనంగా వచ్చిన రూ.3.24లక్షలు తిరిగి ప్రభుత్వ ఖాతాకు పంపించామని తెలిపారు. సొసైటీలో రుణం తీసుకున్న 811 మంది సభ్యుల్లో 541 మంది రైతులకు మాఫీ అయిందన్నారు. సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● కార్యవర్గం ఎన్నిక

రామడుగు: పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చాడ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామిడి సత్యనారాయణరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా ఉప్పు తిరుపతి, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె.శ్రీలత, కార్యదర్శిగా ఆర్.అరుణశ్రీ, డి.కవిత ఎన్నికయ్యారు.

● కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి: ఈనెల 27న జరిగే చలో కరీంనగర్ సభ కరపత్రాన్ని శనివారం చొప్పదండిలో ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఏవైఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు కల్లెపల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు బడుగు నరేశ్, లంక దిలీప్, కల్లెపల్లి ఆనంద్, కొండ అజయ్‌కుమార్, మచ్చ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

● సమస్యలు పరిష్కరించాలి

రామడుగు: గోపాల్‌రావుపేటలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి గ్రామానికి చెందిన నాయకుడు మహిపాల్‌రెడ్డి శనివారం వినతిపత్రాన్ని అందజేశారు.

● కేశవపట్నం పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

శంకరపట్నం: కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తెల్లవారుజామున నిండు గర్భిణికి వైద్యాధికారి శ్రావణ్, సిబ్బంది సాధారణ కాన్పు చేశారు. గ్రామానికి చెందిన లస్మమ్మ శుక్రవారం అర్ధరాత్రి పురిటి నొప్పులతో బాధపడుతుండగా.. ఏఎన్ఎం శ్రీవాణి, ఆశ కార్యకర్త లలిత కేశవపట్నం పీహెచ్‌సీకి తరలించి వైద్యాధికారికి సమాచారమందించారు. స్టాఫ్‌నర్స్ శారదతో కలిసి లస్మమ్మకు తెల్లవారుజామున సాధారణ కాన్పు చేశారు. శిశువు 3 కిలోల బరువుందని, తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు.

● కల్వల ప్రాజెక్ట్ పనులు చేపట్టాలి

వీణవంక: కల్వల ప్రాజెక్టు పనులు శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. శంకరపట్నం, వీణవంక మండలాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 8వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోందన్నారు. ప్రతి ఏటా కురిసే వర్షాలకు కల్వల ప్రాజెక్టుకు గండి పడుతుండడంతో రైతులు, మత్స్యకారులు, స్థానిక ప్రజలు అనేక ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, జిల్లా కార్యదర్శి నర్సింహరాజు, కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

● పీడీఎస్ బియ్యం పట్టివేత

సైదాపూర్: లస్మన్నపల్లిలో 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం శనివారం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ధీరావత్ పాండు(32) శంకరపట్నం మండలం వంకాయగూడెంలో నివాసముంటున్నాడు. కొంతకాలంగా మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాల వద్ద తిరుగుతూ రేషన్ లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి అక్రమ దందా నిర్వహిస్తున్నాడు. పక్కా సమాచారం మేరకు బియ్యం తరలిస్తున్న ట్రాలీ, నిందితున్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనుమతి తీసుకోవాలి

గన్నేరువరం: వినాయక చవితి పండుగ పురస్కరించుకొని గ్రామాల్లో ఏర్పాటు చేసే మండపాలు, సౌండ్ సిస్టమ్ కోసం పోలీస్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై తాండ్ర నరేశ్ శనివారం తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ శాఖ చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

అధికారులకు వినతి

శంకరపట్నం: ఈనెల 27 నుంచి సమ్మె చేయనున్నట్లు జీపీ సిబ్బంది శనివారం ఎంపీవో ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. బదిలీపై వెళ్లిన మొలంగూర్ కార్యదర్శి విధుల్లో చేరిన ప్రస్తుత కార్యదర్శికి చార్జ్ ఇవ్వలేదని మొలంగూర్ గ్రామానికి చెందిన మోరె గణేశ్ అధికారులకు వినతిపత్రం అందించారు. మొలంగూర్ గ్రామ పంచాయతీని మూడు గ్రామ పంచాయతీలుగా చేయొద్దని కాంగ్రెస్ నాయకులు సంతోష్, శ్రీనివాస్, మహేశ్, కుమారస్వామి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


వీణవంక: మండల కేంద్రంలో కాంగ్రెస్ హుజూరాబాద్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు నాయకులు శనివారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కీర్తి రాజమల్లవ్వ, రావిశెట్టి శ్రీనివాస్, మేడుదల అరుంధతికి రూ.31వేల చెక్కులను అందించారు. చిన్నాల ఐలయ్యయాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాదాసి సునీల్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

చిగురుమామిడి: ఇటీవల ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షాకొండ గ్రామంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గంగాధర: రైతుల సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గంగాధర వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ జాగిరపు రజిత–శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం నూతన మార్కెట్ కమిటీని నియమించగా.. శనివారం పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. గంగాధర వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





చొప్పదండి: పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ముందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా మారింది. ప్రారంభించిన మూన్నాళ్లకే నిరుపయోగంగా మారింది. నీటిని పంపింగ్ చేయకపోవడం, మూత్రశాలల పార్టులు ఊడిపోవడం మూలంగా వారసంతకు వచ్చే వినియోగదారులు, రెవెన్యూ కార్యాలయానికి, ఎంపీడీవో తదితర కార్యాలయాలకు వచ్చే సందర్శకులకు ఉపయోగపడటం లేదు. అధికారులు స్పందించి మరమ్మతు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి.

– సిరిపురం శ్రీనివాస్, చొప్పదండి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి

నాగరాజు, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి, ఫోన్ నంబర్: 9949267882

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హజరాయ్ నిజాముద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజాముద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శనివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	06	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	05	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

లోకల్ వాయిస్

మద్యంతోనే వివాదాలు



రామడుగు: నేటి యువత మద్యంతోపాటు వివాహ బంధం విలువలపై సరైన అవగాహన లేక చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెళ్లి చేసుకున్న కొద్ది రోజులకే విడాకుల పైపు మొగ్గు చూపుతున్నారు. పూర్వకాలంలో పెద్దలు కుదిర్చిన వివాహాలు ఇలా జరిగేవి కావు. ఎందుకంటే సమస్యలు వస్తే కూర్చుబెట్టి సర్దిచెప్పేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులులేక చాలామంది విడిపోతున్నారు.

– కొలిపాక కమలాకర్, గోపాల్‌రావుపేట, రామడుగు

ఆర్థిక సాయం అందజేత

గన్నేరువరం: జంగపల్లి గ్రామానికి చెందిన గుంటుక సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబ సభ్యులను పద్మశాలీ సంఘం శనివారం పరామర్శించింది. వారికి రూ.2వేల నగదును అందజేశారు. మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

సీతంపేట, టేకుర్తి గ్రామాల్లో వైద్యశిబిరం

ఇల్లందకుంట: సీతంపేట, టేకుర్తి గ్రామాల్లో శనివారం పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ కళ్యాణ్ వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న సుమారు 56 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

నేడు జానపద కళా ఉత్సవాలు

శంకరపట్నం: కేశవపట్నంలో ఆదివారం జానపద కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హుజూరాబాద్‌కు చెందిన కళారవళి సోషియో కల్చరల్ అసోషియేషన్ 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ హుజూరాబాద్ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు పాల్గొంటారన్నారు.